# అనుకోకుండా

స్వాతి కుమారి బండ్లమూడి



**మ్యూజింగ్:** అనుకోకుండా (2)

**రచన:** స్వాతి కుమారి బండ్లమూడి

ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: ఏప్రిల్ 2014

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=2148

©Author.

**What can you do with this document?**

Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**
Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

# అనుకోకుండా (2)

పూలు పూయని కాలంలో మాటలతో దోసిళ్ళు నింపి

మంచు శిలవై, ఇసుక అడుగువై

ఏ పిచ్చి కలల్లో చెదిరిపోయావో

చిల్లుకుండలో వర్షాన్ని నింపుకుంటూ

రాలిన సీతాకోకల్ని కొమ్మలకి అతికిస్తూ

ఎవరూ చూడనప్పుడు –

ఎండరంగుని గోళ్లకి పులుముకుంటూ నేను...

బూజు పట్టిన గోడ, పగిలిన కిటికీలో మబ్బుపట్టిన ఆకాశపు ముక్క

బావిలోంచి వెన్నెల్ని తోడుకుని స్నానమాడుతూ తోట

దొంగాటలో దాక్కునే చోటు దొరక్క బిక్కుబిక్కుమటూ చీకటి – దా... ఇలా నాలోపలికి!

కొన్నే ఉంటాయి ఊహలు

గొడుగుల్ని కాలవ నీళ్ల మీద వెలికిల్లా వదిలేసి

వానలో ఋజువు దొరకని ఒక లోయలోకి చేతులు పట్టుకుని పరిగెత్తినట్టు

కాళ్ళు నొప్పెట్టకముందే 'ఇంకెంతదూరం' అన్నందుకు ఇసుక మనల్ని మింగేసినట్టు

మిగిలిపోయిన ఒక్క ఆకునీ రాల్చేసి వెళ్లమని ఎవరికో వసంతాన్ని అరువిచ్చి ఆపేసినట్టు.

సర్లేకానీ –

మళ్ళీ రమ్మంటానో లేదో! ఈ గుప్పెడు కలల్నీ ఎక్కువ తక్కువగా పంచేసుకుందాం ఇప్పుడే.

కాసేపుండు నాతో.

★

For Latest Telugu Books - Visit now:

Kinige .com